


## గణపతి ఆదాయం

అయినవిల్లి: అయినవిల్లి వినాయకుడికి బుధవారం రూ.85వేల ఆదాయం లభించినట్లు ఆలయ ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు.



## కాలువలకు నీరు

ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి బుధవారం తూర్పు డెల్టాకు 4,800,మధ్య డెల్టాకు 2,300,పశ్చిమ డెల్టాకు 5,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

## ట్రాఫిక్ మళ్లింపు



సీఎం వైఎస్ జగన్ కాకినాడ జిల్లా సామర్లకోటలోని జగనన్న గృహ సముదాయం ప్రారంభించేందుకు గురువారం వస్తున్న నేపథ్యంలో పోలీసులు ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ మళ్లింపు అమలులో ఉంటుందని ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. - 8లో▸

# పేద గూటికి పండగొచ్చింది

- పేదలు సొంతింటి యజమానులైన వేళ
- సామూహిక గృహ ప్రవేశానికి సర్వం సిద్ధం
- జగనన్న కాలనీల్లో ఆనంద తాండవం
- నేడు సామర్లకోటలో సామూహిక గృహ ప్రవేశాలకు సీఎం జగన్ ప్రారంభోత్సవం



కాపవరం జగనన్న కాలనీ ముఖద్వారం



సామర్లకోటలో సీఎం జగన్ పాల్గొనే సభావేదిక



సామర్లకోట లే అవుట్

సాక్షిప్రతినిధి, కాకినాడ: నిరుపేదల కల నెరవేరింది. సొంత ఇల్లు కోరిక తీరింది. ఎప్పటికీ సాధ్యం కాదేమో అనుకున్నది కళ్లెదుట సాక్షాత్కారమైంది. అందుకే వారంతా ఇదే తమకు అసలైన పండగ రోజు అంటూ ఆనందపడుతున్నారు. ఎన్నికల ముందు ప్రజా సంకల్ప యాత్రలో ఇళ్లులేని పేదల కష్టాలను విపక్ష నేత హోదాలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కళ్లారా చూసి చలించారు. తాను సీఎం అయ్యాక వెంటనే ఈ దిశగా నడుం బిగించారు. ప్రతిపక్షాలు కుట్రలు పన్ని అవాంతరాలు కల్పించినా సంకల్పబలంతో అడుగు ముందుకేశారు. స్థలం ఖరీదైపోయి ఇల్లు కట్టుకునే యోగం లేదని భావించిన పేద ప్రజల కష్టాలను గట్టెక్కించారు. ఇంటిని నడిపే మహిళలకు లక్షల విలువైన స్థలం పట్టా అందించారు. ఇవ్వడమే కాకుండా ఇళ్ల నిర్మాణమూ పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నారు. జగనన్న ఇళ్ల కాలనీల నిర్మాణం చూస్తే కొత్త ఊళ్లను తలపిస్తున్నాయి. ఇప్పుడు ఇళ్లలో సామూహిక ప్రవేశాలకు లబ్ధిదారులంతా యజమాని హోదాలో సిద్ధమయ్యారు. ఈ వేడుకను గురువారం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సామర్లకోటలో ప్రారంభించనున్నారు.

**అర్హులందరికీ పట్టాలు**

ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చించి స్థలాలను సేకరించింది. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మందికి సొంతింటి కలను నిజం చేసే బృహత్తర ప్రాజెక్టుకు 2020 డిసెంబరు 25న కాకినాడ జిల్లా కొమరగిరిలో సీఎం శ్రీకారం చుట్టారు. పండగ వాతావరణంలో అర్హులైన పేదలందరికీ పట్టాలను అందజేశారు. పట్టాతో చేతులు దులుపుకోలేదు. ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు తోడుగా నిలిచారు. ఆ దిశగా అధికారులూ ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేలా పరిశ్రమించారు. ఫలితంగా రాష్ట్రంలో ఐదు లక్షల ఇళ్లు సామూహిక గృహ ప్రవేశాలకు సిద్ధమయ్యాయి. గురువారం తమ కొత్త ఇళ్లలో అడుగు పెట్టేందుకు గృహ యజమానులు ఉత్సాహ పడుతున్నారు. ఉత్త ఇళ్ల నిర్మాణంతో సరిపెట్టకుండా ప్రభుత్వం ప్రాథమిక వసతులన్నీ కల్పించడం విశేషం. కరెంటు, తాగునీరుతో సహా అన్ని సదుపాయాలూ కల్పించాలనే సీఎం ఆదేశాలను అధికారులు ఆచరణ సాధ్యం చేశారు. ఇళ్ల నిర్మాణం పూర్తి వెనుక కలెక్టర్ల నేతృత్వంలో అధికార యంత్రాంగం చూపిన చొరవ ప్రశంసనీయం.

**మూడు జిల్లాల్లో వడివడిగా..**

సామర్లకోటలో సీఎం గురువారం ప్రారంభోత్సవం చేసే సుమూహూర్తానికే డాక్టర్‌బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో రాయవరం మండలం సోమేశ్వరం, తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు కాపవరంలో లబ్ధిదారులు జగనన్న కాలనీలలో సామూహిక గృహ ప్రవేశాలు చేయనున్నారు. సామర్లకోట-ప్రతిపాడు రోడ్డులోని ఈ టీసీ లేవుట్‌లో 2,412 ఇళ్ల నిర్మాణాలు మొదలుపెట్టగా 824 ఇళ్లు పూర్తి చేశారు. ఈ కాలనీలో ఏడు పార్కులు నిర్మించారు. కాలనీలో మౌలిక సదుపాయాలకే రూ.15 కోట్లు ఖర్చు చేశారు. కొవ్వూరు రూరల్ కాపవరంలో జగనన్న కాలనీ సర్వాంగ సుందరంగా సిద్ధమైంది. ఈ కాలనీలో 209 మందికి ఇళ్ల నిర్మాణాన్ని మొదలు పెట్టగా 141 ఇళ్లు సామూహిక గృహప్రవేశాలకు సిద్ధమయ్యాయి. మరో 68 ఇళ్ల నిర్మాణం వివిధ దశలలో ఉంది. రూ.1.80 లక్షలతో పాటు మహిళా సంఘాల ద్వారా 194 మంది లబ్ధిదారులకు రూ.35వేల వంతున అందజేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం సోమేశ్వరంలో 136 ఇళ్లు మంజూరయ్యాయి. 105 ఇళ్ల నిర్మాణం మౌలిక సదుపాయాలతో సహా పూర్తయింది.

**కాకినాడ జిల్లా...**

| | | |
|---|---|---|
| మంజూరైన ఇళ్లు | : | 75,648 |
| మొదలుపెట్టినవి | : | 70,827 |
| పూర్తి అయినవి | : | 23,131 |
| నిర్మాణంలో ఉన్నవి | : | 47,696 |
| గృహప్రవేశాలకు సిద్ధమైనవి | : | 20,480 |

**కోనసీమ జిల్లా...**

| | | |
|---|---|---|
| మంజూరైన ఇళ్లు | : | 24,646 |
| మొదలుపెట్టినవి | : | 24,079 |
| పూర్తి అయినవి | : | 8,002 |
| నిర్మాణంలో ఉన్నవి | : | 16,077 |
| గృహప్రవేశాలకు సిద్ధమైనవి | : | 8,002 |

**తూర్పుగోదావరి జిల్లా...**

| | | |
|---|---|---|
| మంజూరైన ఇళ్లు | : | 68,519 |
| మొదలుపెట్టినవి | : | 64,294 |
| పూర్తి అయినవి | : | 20,337 |
| నిర్మాణంలో ఉన్నవి | : | 43,857 |
| గృహప్రవేశాలకు సిద్ధమైనవి | : | 20,337 |

### ఎప్పుడూ ఊహించలేదు



మాది రాయవరం మండలం సోమేశ్వరం గ్రామం. మాకు ఇద్దరు పిల్లలు. అమ్మాయికి పెళ్లి చేశాం. ఇప్పుడు కుమారుడితో కలిసి ఉంటున్నాం. పెళ్లి అయి 28 సంవత్సరాలయినా ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇంటి స్థలం కూడా సమకూర్చుకోలేకపోయాం. ఇన్నాళ్లూ అద్దె ఇంటిలోనే నెట్టుకు వచ్చాం. చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాం. ఎవరికి కోపం వచ్చినా ఇల్లు ఖాళీ చేయాల్సి వచ్చేది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక మాలాంటి వాళ్లకు కొండంత అండ వచ్చింది. ఇంటి స్థలం కోసం దరఖాస్తు పెట్టగానే అర్హత గుర్తించి స్థలం మంజూరు చేశారు. ఇంటి స్థలాన్ని ఇవ్వడమే కాకుండా కట్టుకోవడానికి అవసరమైన ఆర్థిక సాయమూ అందజేశారు. మేం కట్టుకున్న ఇల్లు చూసే చాలా సంతోషం కలుగుతుంది. ఎప్పటికీ సొంతిల్లు సమకూరదనుకుని బాధపడేవాళ్లం. ఇప్పుడు జగనన్న కాలనీలో మాతోపాటు 250 మందికి పైగా ఇళ్లు కట్టుకున్నారు. మాదొక ఊరుగా మారిపోయింది. కాలనీలో దేనికీ ఇబ్బంది పడకుండా ప్రభుత్వమే అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించింది. ఇంటింటికి తాగునీరు, చక్కటి రోడ్లు, డ్రైనేజీ సౌకర్యం ఇలా అన్ని సదుపాయాలు ఉన్నాయి. సీఎంకు రుణపడి ఉంటాం.

– మిరియాల లక్ష్మి, సోమేశ్వరం, రాయవరం మండలం

### మా అద్దె కష్టాలు తీరిపోయాయి



సామర్లకోటలోని సత్యనారాయణపురంలో చాన్నాళ్లుగా అద్దె ఇంటిలో ఉంటున్నాం. కోళ్ల ఫారంలో పని చేసే మా ఆయన సూర్యనారాయణకు వచ్చే ఆదాయంలో ఎక్కువ భాగం ఇంటి అద్దెకే పోయేది. మిగిలిన ఐదారువేల జీతంతో కుటుంబం గడవడం కష్టంగా మారేది. మా అమ్మాయి ఇంటర్ చదువుతోంది. అబ్బాయి 8వ తరగతి చదువుతున్నారు. ఏటా అమ్మ ఒడి పథకం కింద ఆర్థిక సాయం అందుతోంది. దీంతో వారి చదువు కొనసాగించగలుగుతున్నాం. చంద్రబాబు ప్రభుత్వంలో ఇంటి స్థలం కోసం ఎన్నో ప్రయత్నాలు చేశాం. అయినా ఇంటి స్థలం రాలేదు. తిరిగి తిరిగి విసుగెత్తిపోయాం. భారమైనా అద్దె ఇంటిలోనే గడపాల్సి వచ్చేది. జగనన్న ప్రభుత్వం వచ్చాక వలంటీర్ వచ్చి దరఖాస్తు చేయించారు. సామర్లకోట ఈటీసీ లేఅవుట్‌లో జగనన్న కాలనీలో ఇంటి స్థలం మంజూరైంది. మా కుటుంబం ఎంతో ఆనంద పడింది. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ ఆర్థిక సహాయం రూ.1.80 లక్షలతో పాటు మహిళా సంఘాల తరఫున బ్యాంకు నుంచి రూ.35 వేలు అప్పు వచ్చింది. 54 గజాల స్థలంలో అందంగా ఇల్లు కట్టుకున్నాం. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దయతో మాకంటూ సొంత ఆస్తి వచ్చింది. ఆయనను జీవితాంతం గుండెల్లో పెట్టుకుంటాం. ఆ ముఖ్యమంత్రితో కలిసి ఫొటో దిగాలనే ఆశతో ఉన్నాం.

– ఎం. నరసరత్నం, వైఎస్సార్ జగనన్న కాలనీ, సామర్లకోట

### పాక నుంచి పక్కా ఇంటికి..



మాది పేద కుటుంబం. మా ఆయన పోశియ్యకు ముగ్గురు అన్నదమ్ములు. ఉమ్మడిగా తాటాకు ఇంట్లో(పాక)లోనే అందరం కలిసి ఉండేవాళ్లం. పాక కేవలం రెండు సెంట్లు స్థలంలో ఉంది. అందులోనే కుటుంబాలన్నీ సర్దుకునేవాళ్లం. చాలా ఇబ్బంది పడేవాళ్లం. తప్పదు తల రాత అనుకుంటూ సరిపెట్టుకునేవాళ్లం. సొంత ఇంటి కోసం నాయకుల చుట్టూ తిరిగాం. ఎప్పుడూ స్థలం గానీ, ఇల్లు గానీ మంజూరు కాలేదు. టీడీపీ హయాంలో కనీసం పట్టించుకోలేదు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత మా రోజులు మారిపోయాయి. సచివాలయంలో స్థలం కోసం నమోదు చేయించుకున్నాం. దీనికోసం మేం పెద్దగా తిరిగింది కూడా లేదు. ఎవరికీ ఒక్క పైసా కూడా లంచం ఇవ్వకుండానే ఇంటి స్థలం మంజూరు చేశారు. ఇంటి స్థలం మంజూరైందంటే నమ్మలేకపోయాం. ఇల్లు కట్టుకోవడానికి బిల్లులు సైతం సకాలంలో మంజూరు చేశారు. ఇన్నాళ్లకు జగనన్న దయతో సొంత ఇల్లు కట్టుకున్నాం. పాకలో పడుతున్న కష్టాలు పోయాయి. సాధ్యం కాదనుకున్న సొంతింటి కల సాకారం అయ్యింది. జగన్ ప్రభుత్వానికి ఏమిచ్చి రుణం తీర్చుకోగలం.

– నాగిరెడ్డి ప్రభావతి, కాపవరం,కొవ్వూరు మండలం

## న్యూస్‌రీల్

### నేడు సోమేశ్వరంలో సామూహిక గృహ ప్రవేశాలు

రాయవరం: మండలంలోని సోమేశ్వరం జగనన్న లే అవుట్-1లో గురువారం సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించనున్నారు. రాష్ట్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించే కార్యక్రమాన్ని రాయవరం మండలం సోమేశ్వరంలో నిర్వహిస్తున్నారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సామూహిక గృహ ప్రవేశాలను ప్రారంభించనున్నారు. జగనన్న లేఅవుట్-1లో 136 ఇళ్లు మంజూరు కాగా, 105 ఇళ్లు పూర్తి స్థాయిలో ప్రారంభమై, నేడు లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేస్తున్నారు. జగనన్న కాలనీలో ఇంటర్నల్ రోడ్లు, ఇంటింటికీ మంచినీటి కనెక్షన్, వ్యక్తిగతంగా విద్యుత్ మీటర్లు, స్ట్రీట్ లైట్లు ఇలా మౌలిక వసతులు కల్పించారు. నేడు సర్పంచ్ ఆరిఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల స్థాయి అధికారులు హాజరుకానున్నారు.

### ధాన్యం కొనుగోలుకు కార్యాచరణ

అమలాపురం రూరల్: ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరతో చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళికతో సన్నద్ధం కావాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా ప్రొక్యూర్‌మెంట్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో 384 ఆర్బీకేల పరిధిలో సుమారు 1,58,000 ఎకరాల విస్తీర్ణంలో వరి పంట ఈ-క్రాప్ బుకింగ్ నమోదయిందన్నారు. జేసీ ఎస్.నుపూర్ అజయ్ మాట్లాడుతూ జిల్లాలో అవసరమయ్యే గోనెసంచులను సేకరించి ఆయా ఆర్బీకేల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ముందస్తుగా అందించనున్నట్లు తెలిపారు. జిల్లా పౌర సరఫరాల మేనేజర్ ఎస్.సుధాసాగర్, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎ.పాపారావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎ.బోసుబాబు, జిల్లా సహకార అధికారి రాధాకృష్ణారావు, జిల్లా రవాణా అధికారి అశోక్ ప్రతాప్‌రావు, కార్మిక శాఖ సహాయ కమిషనర్ టి.నాగలక్ష్మి, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సహాయ సంచాలకులు కె.విశాలాక్షి పాల్గొన్నారు.

**ఓటరు గుర్తింపు కార్డులు ఇంటింటికీ**

ఫొటో ఓటరు గుర్తింపు కార్డులు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఇండియన్ పోస్టల్ కార్యాలయాలకు అప్పగించి ఇంటింటికీ పంపిణీ చేస్తున్నట్టు కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సవరణ పురోగతిపై ఆయన సమీక్షించారు.

## ప్రతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మెడికల్ కాలేజీ

### మంత్రి పినిపే విశ్వరూప్




సీహెచ్‌సీ భవనం ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి విశ్వరూప్

అల్లవరం: 2026-27 నాటికి ప్రతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మెడికల్ కాలేజీ అందుబాటులోకి రానున్నదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. అల్లవరంలో 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి విశ్వరూప్ ఎమ్మెల్సీ ఇజ్రాయిల్‌తో కలసి ప్రారంభించారు. సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ అల్లవరం సీహెచ్‌సీ అప్‌గ్రేడ్ కోసం నాబార్డు నుంచి రూ.3.90 కోట్లు మంజూరు చేశారన్నారు. సీహెచ్‌సీ అప్‌గ్రేడ్‌తో 24 గంటలూ వైద్యం అందుతుందని తెలిపారు. కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా సీహెచ్‌సీని నిర్మించామన్నారు. తీర ప్రాంతానికి ఆనుకుని ఉన్న అల్లవరంలో సీహెచ్‌సీ నిర్మాణంతో 30 గ్రామాలకు వైద్య సేవలు అందుతాయన్నారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్‌లో భాగంగా జగనన్న ఆరోగ్య సురక్ష ప్రవేశపెట్టామని, ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో స్పెషలిస్టు డాక్టర్ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని మంత్రి అన్నారు. దీర్ఘకాలిక రోగులకు వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వైద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు. నాలుగేళ్ల పాటు వివిధ రకాలు సంక్షేమ పథకాలను పరుగులు పెట్టించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది అని తెలిపారు. ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి అపూర్వ స్పందన లభిస్తోందన్నారు. ప్రతి గ్రామంలో వందల మంది రోగులు ఉచిత వైద్యాన్ని పొందుతున్నారని తెలిపారు. అల్లవరం సీహెచ్‌సీకి మంత్రి విశ్వరూప్ నిధులు మంజూరు చేయించి అన్ని రకాల సదుపాయాలను కల్పించడంలో ఎంతో కృషి చేశారన్నారు. తొలుత నాబార్డు నిధులు రూ.3.90 కోట్లతో నిర్మించిన ఆస్పత్రి భవనం, మార్చురీ, బయో వేస్టు భవనం, 104 భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఏఎంసీ చైర్మన్ దంగేటి డోలామణి, ఎంపీపీ ఇళ్ల శేష గిరిరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి రామరాజు, సర్పంచ్ బొమ్ము బాలవేణి, ఎంపీటీసీ సభ్యురాలు మౌనిక, తుని నియోజకవర్గ పార్టీ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీను, మండల పార్టీ అధ్యక్షుడు కొనుకు బాపూజీ పాల్గొన్నారు.

## సీఎం జగనన్న పాలన ఒక సువర్ణ అధ్యాయం

### మంత్రి వేణు ఆధ్వర్యంలో పలువురు వైఎస్సార్ సీపీలో చేరిక



నాయకులకు పార్టీ కండువాలు వేసి స్వాగతం పలుకుతున్న మంత్రి వేణుగోపాలకృష్ణ

కాజులూరు: రాష్ట్ర చరిత్రలో సీఎం జగనన్న పాలన ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ సినిమాటోగ్రఫీ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణుగోపాలకృష్ణ అన్నారు. మండలంలోని కోలంకకు చెందిన బూరెల పెద్దకాపు, బూరెల వెంకటసత్యనారాయణల ఆధ్వర్యంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి వేణుగోపాలకృష్ణ పార్టీ కండువాలు వేసి స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ నవరత్నాల పథకం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనకు ఆకర్షితులై జనసేన, తెలుగుదేశం పార్టీల నుంచి పలువురు వైఎస్సార్ సీపీలో చేరుతున్నారన్నారు. అనంతరం పార్టీలో చేరిన బూరెల పెద్దకాపు, బూరెల వెంకటసత్యనారాయణలు మాట్లాడుతూ సీఎం జగనన్న పాలనతో రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని, రానున్న ఎన్నికలలో పార్టీ మరోసారి విజయం సాధించి అధికారంలోకి వచ్చేలా తమ వంతు కృషి చేస్తామన్నారు.

## టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

రావులపాలెం: మండలంలోని ఊబలంక గ్రామానికి చెందిన ఎస్సీ, బీసీ వర్గాలకు చెందిన పలువురు స్థానిక ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. గతంలో టీడీపీలో ఉన్న వీరంతా సూర్రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఊబలంకలో బుధవారం జరిగిన కార్యక్రమంలో బండి ప్రేమజ్యోతి, బండి దుర్గాప్రసాద్, శీలం సురేష్, శీలం శృతి, మంగ, రేవతి, సజ్జా నాగేశ్వరి, మోనిక, శీలం నూకమ్మ, శీలం సుబ్బాయమ్మ, శశిరేఖ, రాజేష్, ప్రసన్న, శీలం సుభాష్, తదితర 60 కుటుంబాలకు చెందిన 150 మంది చేరారు. వీరికి జగ్గిరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జెడ్పీటీసీ సభ్యుడు కుడుపూడి శ్రీనివాసరావు, ఎంపీపీ కర్రి లక్ష్మివెంకట నాగదేవి, సర్పంచ్ కొక్కిరగడ్డ లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు మల్లిడి లావణ్య, శివ, మాజీ ఎంపీటీసీ సభ్యులు మల్లిడి రామిరెడ్డి, కర్రి వీర్రెడ్డి, ఉపసర్పంచ్ కె.దుర్గారెడ్డి పాల్గొన్నారు.

# ప్రతీ ఇంటికి రక్షిత నీరు

- గ్రామాల్లో ఒక్కొక్కరికి రోజుకు 55 లీటర్ల సరఫరా లక్ష్యం
- జిల్లాలో 3,23,747 ఇళ్లకు కుళాయి కనెక్షన్లు
- రెండు విడతల్లో రూ.515.95 కోట్లు మంజూరు
- చెరి సగం ఖర్చు భరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- 1,348 జనావాసాల్లో పైప్‌లైన్ నిర్మాణాలు



మండపేట మండలం వెలగతోడులో పైప్‌లైన్ పనులు

మండపేట: గ్రామాల్లో ప్రతీ ఇంటికి కుళాయి కనెక్షన్ ద్వారా రక్షిత నీటి సరఫరాకు ప్రభుత్వం పనులు వేగవంతం చేస్తోంది. రెండు విడతలుగా పనులు పూర్తిచేసేందుకు జిల్లాకు రూ.519.95 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధుల్లో రాష్ట్ర వాటా 50 శాతం కాగా, కేంద్రం వాటా 50 శాతం. 2024 నాటికి సగటున ఒకరికి రోజుకు 55 లీటర్ల రక్షిత నీటి సరఫరా లక్ష్యంగా గ్రామాల్లో పైప్‌లైన్ల విస్తరణ పనులు ముమ్మరం చేస్తున్నారు.

జిల్లాలో 385 పంచాయతీలు ఉండగా 20 శాతం ఇళ్లకు మాత్రమే పంచాయతీ కుళాయి కనెక్షన్లు ఉన్నాయి. మిగిలిన వారు పబ్లిక్ కుళాయిలు, ఆర్ఓ వాటర్ ప్లాంటులను ఆశ్రయించాల్సి వస్తోంది. మారుమూల గ్రామాల్లో ప్రజలు తాగునీటి అవసరాల కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోంది. జలజీవన్ మిషన్ పథకం కింద ప్రతీ ఇంటికి కుళాయి కనెక్షన్ ద్వారా రక్షిత మంచినీటిని నేరుగా ఇంటికే అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ మేరకు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 3,23,747 ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు నిర్ణయించింది. సగటున ప్రతీ మనిషికి రోజుకు 55 లీటర్ల నీటిని అందించే లక్ష్యంతో గ్రామాల్లో అందుబాటులో ఉన్న పథకాలను విస్తరించడం, అంతర్గత పైపులైన్ల నిర్మాణం చేస్తున్నారు. లక్ష్యానికి అనుగుణంగా అవసరమైన చోట కొత్తగా రక్షిత మంచి నీటి పథకాల పనులు చేపడుతున్నారు.

**జిల్లాకు రూ.515.95 కోట్లు మంజూరు**

గ్రామాలు, జగనన్న కాలనీల్లో పైప్‌లైన్లు విస్తరణ, కొత్తగా ఓవర్‌హెడ్ ట్యాంకులు, బోర్లు తదితర 1,834 పనుల నిమిత్తం రూ.515.95 కోట్లు మంజూరు చేసింది. తొలి విడతగా 557 పనులకు సంబంధించి రూ.302.95 కోట్లు మంజూరు కాగా ఇప్పటికే రూ.125.78 కోట్లు వెచ్చించి పలు రకాల పనులు పూర్తి చేశారు. రెండో విడతగా 617 పనులకు గాను రూ.213 కోట్లు మంజూరు చేయగా ఆయా పనులు టెండర్ల దశలో ఉన్నాయి. జగనన్న కాలనీల్లోను ఈ పథకం కింద ప్రతీ ఇంటికి రక్షిత నీటి సరఫరాకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. జిల్లాలోని 176 లే అవుట్లలో 660 పనులు గుర్తించారు. 93 లేవుట్లలో ఇప్పటికే పనులు మొదలు కాగా మిగిలిన వాటిలో పనులు టెండర్ల దశలో ఉన్నాయి. 2024 సంవత్సరం నాటికి ప్రతీ ఇంటికి ట్యాప్ కనెక్షన్ పనులు పూర్తి చేసేందుకు పనులు వేగవంతం చేస్తున్నారు. గ్రామాల్లో అవసరమైన చోట్ల కొత్తగా పైప్‌లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. తాగునీటి కష్టాలు తీర్చే దిశగా ఇంటికే కుళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టడంపై గ్రామీణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

| నియోజకవర్గం | మంజూరైన నిధులు (రూ.కోట్లలో) | చేపడుతున్న పనులు |
|---|---|---|
| మండపేట | 55.09 | 115 |
| పి.గన్నవరం | 128.14 | 459 |
| అమలాపురం | 83.97 | 449 |
| ముమ్మిడివరం | 59.85 | 194 |
| కొత్తపేట | 96.86 | 199 |
| రామచంద్రపురం | 40.37 | 156 |
| రాజోలు | 51.62 | 262 |

### శరవేగంగా పనులు



గ్రామాల్లో ప్రతీ ఇంటికి కుళాయి కనెక్షన్ ఇచ్చే లక్ష్యంతో చేపట్టిన జలజీవన్ మిషన్ పనులు జిల్లాలో శరవేగంగా జరుగుతున్నాయి. మొత్తం 1,834 పనులకు గాను ఇప్పటికే 1,204 పనులు చేపట్టగా 616 పనులు పూర్తయ్యాయి. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. త్వరితగతిన మిగిలిన పనులు చేపట్టి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

– ఎం. శ్రీనివాస్, ఇన్‌చార్జి ఎస్ఈ, ఆర్‌డబ్ల్యూఎస్

## నేడు సామర్లకోటకు సీఎం జగన్



సామర్లకోట: కాకినాడ జిల్లా సామర్లకోటకు గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రానున్నారు. సామూహిక గృహప్రవేశాల సంబరాలకు ఆయన శ్రీకారం చుట్టనున్నారు. గతంలో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు రాష్ట్రవ్యాప్త కార్యక్రమాన్ని ఇదే జిల్లాలో ఆయన శ్రీకారం చుట్టారు. ఆ స్థలాల్లో పేదలు నిర్మించుకుని గృహ ప్రవేశం చేసే రాష్ట్రవ్యాప్త కార్యక్రమాన్ని కూడా సీఎం కాకినాడ జిల్లా నుంచే ప్రారంభించడం విశేషం. సీఎం పర్యటనను దృష్టిలో పెట్టుకుని జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లూ చేసింది. సామర్లకోట-ప్రత్తిపాడు రోడ్డులో సుందరంగా తీర్చిదిద్దిన జగనన్న కాలనీని ఆయన సందర్శించనున్నారు.

**పర్యటన షెడ్యూలు ఇలా**

- ఉదయం 10గంటలకు ముఖ్యమంత్రి జగన్ హెలికాప్టర్‌లో దిగుతారు.
- 10.25 గంటలకు ప్రత్తిపాడు రోడ్డులోని జగనన్న లే అవుట్‌కు చేరుకుంటారు.
- 10.55 గంటలకు వరకు ఈటీసీ లేఅవుట్‌లోని జగనన్న కాలనీలో సామూహిక గృహ ప్రవేశాలకు ప్రారంభం.
- 11 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగే బహిరంగ సభా వేదికకు చేరుకుంటారు.
- 11.25 నుంచి 11.30 గంటల వరకు లబ్ధిదారులతో మాటామంతీ
- 12.10 వరకు సీఎం ప్రసంగం
- కార్యక్రమం ముగిశాక తాడేపల్లికి పయనం

## క్లుప్తంగా

### రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక


లక్ష్మీప్రియ

కె.గంగవరం: ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు కుందూరు ఉన్నత పాఠశాల విద్యార్థి కుందన లక్ష్మీప్రియ ఎంపికైంది. ఇటీవల కాకినాడలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్ 14 బాలికల విభాగం హైజంప్‌లో కుందున లక్ష్మీ ప్రియ ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు అయినపర్తి వీర వెంకట సత్యనారాయణ తెలిపారు. ఈమె త్వరలో రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో జిల్లా తరపున పాల్గొంటుందని పేర్కొన్నారు.

### ఇగ్నో ప్రవేశాల గడువు పెంపు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2023 విద్యాసంవత్సరానికి దూరవిద్యతో పాటు ఆన్‌లైన్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 20వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు ఆ స్టడీసెంటర్ సమన్వయకర్త ఎం.ఆర్.గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయం అందిస్తోన్న అన్ని సర్టిఫికెట్, డిప్లమా, పీజీ డిప్లమా, డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నామన్నారు. యువతకు ఉపాధి పెంచే దిశగా ఈ విద్యాసంవత్సరానికి కొత్త కోర్సులను ఇగ్నో అందిస్తోందన్నారు. ఇగ్నోఅడ్మిషన్స్.సమర్థ్.ఎడ్యు.ఇన్ వెబ్‌సైట్‌లో ప్రవేశాలు పొందవచ్చన్నారు. ఫీజులు ఆన్‌లైన్ ద్వారానే చెల్లించాలని, ఎంపిక చేసిన కోర్సుల్లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు పూర్తి ఫీజు రాయితీ ఉందన్నారు. వివరాలకు ఇగ్నో వెబ్‌సైట్, ప్రాంతీయ కేంద్రాన్ని సంప్రదించవచ్చన్నారు.

### డాబాపై నుంచి జారిపడి వ్యక్తి మృతి

కపిలేశ్వరపురం: మండలంలోని వెదురుమూడికి చెందిన గుత్తుల దుర్గాప్రసాద్ (38) నిద్రమత్తులో డాబాపై నుంచి జారి పడి అక్కడికక్కడే మృతి చెందారు. మంగళవారం అర్ధరాత్రి జరిగిన ప్రమాదంపై భార్య పద్మ ఫిర్యాదు మేరకు అంగర హెచ్‌సీ విశ్వేశ్వరరావు కేసు నమోదు చేశారు.

# ట్రాఫిక్ మళ్లింపు

## సీఎం జగన్ పర్యటన నేపథ్యంలో పోలీసుల చర్యలు

కాకినాడ క్రైం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కాకినాడ జిల్లా సామర్లకోటలోని జగనన్న గృహ సముదాయం ప్రారంభించేందుకు గురువారం వస్తున్న నేపథ్యంలో పోలీసులు ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ మళ్లింపు అమలులో ఉంటుందని ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. సామర్లకోటకు కాకినాడ నుంచి వచ్చే భారీ వాహనాలు అచ్చంపేట జంక్షన్ నుంచి తిమ్మాపురం, పిఠాపురం బైపాస్, కత్తిపూడి హైవే మీదుగా వెళ్లాలి. మాధవపట్టణం నుంచి వచ్చే భారీ వాహనాలు ఉండూరు బ్రిడ్జ్ డౌన్ జంక్షన్ నుంచి అచ్చంపేట మీదుగా వెళ్లాలి. ఐదు తూముల సెంటర్ అయ్యప్ప దేవాలయం వద్ద కటాఫ్‌తో ఉండూరు వైపు నుంచి వచ్చే వాహనాలన్నీ మాధవపట్టణం వైపునకు దారి మళ్లనున్నాయి. బిక్కవోలు, అనపర్తి నుంచి సామర్లకోట వైపునకు వచ్చే భారీ వాహనాలు బిక్కవోలు, బలభద్రపురం మీదుగా వెళ్లాలి. రాజానగరం నుంచి వచ్చే భారీ వాహనాలు పాండవులమెట్ట నుంచి గుర్రాల సెంటర్ మీదుగా జగ్గంపేట హైవే వైపు వెళ్లాలి. ఆర్టీసీ బస్సులు సామర్లకోట బస్టాండ్‌కు వచ్చి తిరిగి వంతెన మీదుగా ఏడీబీ రోడ్డు వైపు ప్రయాణం చేయాలి. జగ్గంపేట నుంచి వచ్చే అన్ని వాహనాలను ఏడీబీ రోడ్డు నుంచి కాకినాడ వైపు దారి మళ్లిస్తారు. ప్రత్తిపాడు నుంచి కాకినాడ వెళ్లే వాహనాలు దివిలి, విరవాడ, ఎఫ్‌కే పాలెం సెంటర్ మీదుగా పిఠాపురం నుంచి కాకినాడ వైపు లేదా ఎఫ్‌కే పాలెం నుంచి చంద్రపాలెం, గొంచాల మీదుగా కాకినాడ వైపు వెళ్లాలి. ఎఫ్‌కే పాలెం సెంటర్ నుంచి సామర్లకోట వచ్చే వాహనాలు ముఖ్యమంత్రి కార్యక్రమం నిమిత్తం వస్తే అనుమతి ఉంటుంది. పిఠాపురం బైపాస్ పాదగయ జంక్షన్ నుంచి సామర్లకోట వైపు వచ్చే భారీ వాహనాలను దారి మళ్లిస్తారు. కాకినాడ, కత్తిపూడి నుంచి వచ్చే వాహనాలన్నీ తిమ్మాపురం వై.జంక్షన్ నుంచి దారి మళ్లాలి. రాజానగరం, రంగంపేట వైపు నుంచి కాకినాడ వచ్చే భారీ వాహనాలు జగ్గంపేట, కత్తిపూడి మీదుగా దారి మళ్లాలి. బలభద్రపురం నుంచి సామర్లకోట వైపునకు వచ్చే భారీ వాహనాలు అనపర్తి, మండపేట నుంచి కాకినాడ వైపునకు పయనిస్తాయి.


ట్రాఫిక్ మళ్లింపుపై అధికారులకు సూచనలు ఇస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్

### బస్‌ల పార్కింగ్ ఇలా...

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జనం తాకిడి ఉండే నేపథ్యంలో బస్‌ల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలు కేటాయించారు. పెద్దాపురం రోడ్డు వద్ద ఉన్న స్వర్ణదేవాలయం సమీపంలోని భారత్ పెట్రోల్ బంక్ దగ్గర, పెద్దాపురం సుధ ఆయిల్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న హీరో షోరూం పక్కన, ఆవాల లక్ష్మీనారాయణ షాపు పెదమిల్లు వద్ద, జి.రాగంపేట గ్రామం గణేష్ కాలనీ పిల్లి సూరిబాబు లేఔట్‌లోని మందుగుండు సామాన్ల దుకాణం వద్ద ఉన్న ఖాళీ స్థలాల్లో బస్ పార్కింగ్ కోసం స్థలాలు కేటాయించారు.

### ఇతర వాహనాల కోసం...

సామర్లకోట టీటీడీసీ ట్రైనింగ్ సెంటర్, పిఠాపురం రోడ్డు పెట్రోల్ బంక్ ఎదురుగా, సామర్లకోట ఇండస్ట్రియల్ పార్కు (విమల్ కూల్ డ్రింక్ ఫ్యాక్టరీ దగ్గర) ఆటో పార్కింగ్‌కు స్థలాన్ని కేటాయించారు. పోలీస్ అధికారుల వాహనాలు సామర్లకోట పోలీస్‌స్టేషన్ పక్కన ఉన్న క్వార్టర్స్‌లో, కార్ పార్కింగ్ కోసం జిల్లా పరిషత్ హైస్కూల్ పక్కన ఉన్న జూనియర్ కాలేజీ ఆవరణ, బైక్ పార్కింగ్ కోసం సామర్లకోట పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న కోటాలమ్మ చెరువు ట్యాంక్ బండ్ ఆవరణను కేటాయించారు.

### 'నన్నయ' వర్సిటీ అభివృద్ధికి ముందుకొచ్చిన 'న్యూయోమ్ టెక్నాలజీస్'


వర్చువల్ విధానంలో న్యూయోమ్ సంస్థతో సమావేశమైన 'నన్నయ' వీసీ ఆచార్య పద్మరాజు, అధ్యాపకులు

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీలో రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ల్యాబ్‌ని ఏర్పాటుచేసి అధ్యాపకులు, విద్యార్థులకు అవసరమైన శిక్షణను అందించేందుకు 'న్యూయోమ్ టెక్నాలజీస్' సంస్థ ముందుకు వచ్చింది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులతో బుధవారం వర్చువల్ విధానంలో సన్నాహక సమావేశం జరిగిందని వీసీ ఆచార్య కె. పద్మరాజు తెలిపారు. గోదావరి జిల్లాకు చెందిన ఆ సంస్థ సీఈఓ డాక్టర్ రజనీకాంత్ వంగల 'నన్నయ' వర్సిటీ అభివృద్ధిలో తాను భాగస్వామిని కావాలనే సంకల్పంతో ముందుకు వచ్చారన్నారు. బయోసైన్స్‌లోకి ప్రవేశించే విద్యార్థులలో తార్కిక ఆలోచనలను అభివృద్ధి చేయడం, అనువర్తిత పరిశోధన, ఆవిష్కరణ కోసం కృషి చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. సైన్స్‌లో సరికొత్త ఆవిష్కరణలను తీసుకురావాలని డాక్టర్ రజనీకాంత్ ఆకాంక్షిస్తున్నారన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ బి.జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల కళా నైపుణ్యం భేష్

- ఇన్వెస్ట్ ఇండియా బృందం సభ్యులు
- జాంధానీ చీరలకు జాతీయ అవార్డుపై పరిశీలన
- ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంపై ఆరా


ఉప్పాడలో జాంధానీ చీరలను పరిశీలిస్తున్న బృందం సభ్యులు

కొత్తపల్లి: చేనేత కార్మికుల కళా నైపుణ్యం ఎంతో భేష్ అని, మగువల మనసులను కట్టిపడేసే ఈ జాంధానీ చీరలకు రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే పేరు ప్రఖ్యాతులు సాధించడంలో వీరి కృషి దాగి ఉందని ఇన్వెస్ట్ ఇండియా బృందం సభ్యులు రాబిన్ చెరియన్, నమీరా అన్నారు. జాంధానీ చీరల నేషనల్ అవార్డుకు జౌళిశాఖ అధికారులు దరఖాస్తు చేయడంతో బుధవారం ఢిల్లీ నుంచి వచ్చిన ఇన్వెస్ట్ ఇండియా సభ్యులు ఇద్దరు కొత్తపల్లి, గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో పర్యటించారు. తొలుత కలెక్టర్ కృత్తికా శుక్లాను కాకినాడలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం ఉప్పాడలో ఉన్న చేనేత సొసైటీలో తయారు చేస్తున్న జాంధానీ చీరలు పరిశీలించి ప్రభుత్వం ద్వారా చేనేత కార్మికులకు అందిస్తున్న లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. చేనేత మగ్గాలను పరిశీలించి చీరల తయారీ, కావాల్సిన ముడి సరుకు, తయారీకి పట్టే సమయం, వేతనాలపై ఆరా తీశారు. వీవర్స్ కాలనీలో చేనేత కార్మికులతో సమావేశమై వారి సమస్యలను, ప్రభుత్వం ద్వారా ఏప లబ్ధి చేకూరింది వంటి విషయాలను చర్చించారు. పలు జాంధానీ దుకాణాలలో చీరలను పరిశీలించి, మాస్టర్ వీవర్స్‌తో సమావేశమయ్యారు. బృందం సభ్యులు మాట్లాడుతూ భారత ప్రభుత్వం వన్ డిస్ట్రిక్ట్- వన్ ప్రొడక్ట్ కార్యక్రమంలో భాగంగా బృందం సభ్యులు జిల్లాలో ప్రసిద్ధి చెందిన ఉత్పత్తులను పరిశీలిస్తారన్నారు. నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. చేనేత జౌళిశాఖ ఏడీ పెద్దిరాజు మాట్లాడుతూ జాంధానీ చీరలకు జాతీయ అవార్డు కోసం రెండు నెలల క్రితం దరఖాస్తు చేశామన్నారు. దీనిపై ఢిల్లీ నుంచి వచ్చిన బృందం చేనేత గ్రామాలలో పర్యటించి ఆరా తీసిందన్నారు. వీవర్స్ సర్వీసు సెంటర్ విజయవాడ నుంచి హిమజ కుమార్, మాస్టర్ వీవర్స్ లొల్ల వీరవెంకట సత్యనారాయణ, శీలామంతుల నరేష్, రొబ్బి నటరాజ్, దైవం మహేష్, ఆసపు విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

# దేవాలయ వ్యవస్థ పటిష్టతపై చిత్తశుద్ధి

- ఉభయ గోదావరి జిల్లాల సమీక్ష
- పాల్గొన్న కమిషనర్ సత్యనారాయణ


సమావేశంలో పాల్గొన్న దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ తదితరులు

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): దేవాలయ వ్యవస్థ పటిష్టతకు, హిందూ ధర్మ రక్షణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అందుకు అర్చకులు, వంశపారంపర్య ధర్మకర్తలు, సిబ్బంది సహకరించాలని ఆ శాఖ కమిషనర్ రాము సత్యనారాయణ కోరారు. ఆంధ్రప్రదేశ్ దేవదాయ ధర్మాదాయ శాఖ ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల అధికారులు, సిబ్బంది సమీక్షా సమావేశం రాజమహేంద్రవరం చెరుకూరి వీర్రాజు కల్యాణ మంటపంలో బుధవారం జరిగింది. రీజనల్ జాయింట్ కమిషనర్ సురేష్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా కమిషనర్ సత్యనారాయణ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లలో దేవదాయ శాఖ అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అర్చకులకు వంశపారంపర్యం నమోదుకు 439 జీవో, ధూప దీప నైవేద్య స్కీమ్, అర్చకులకు పదవీ విరమణ రద్దు వంటివి అమలు చేశామన్నారు. ధూప దీప నైవేద్య స్కీమ్ అర్హత విషయంలో ఆయా ఆలయాలు అవగాహనతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. జిల్లాల వారీగా నిర్వహించిన సమీక్షలో వంశ పారంపర్య అర్చకుల నమోదుకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి. వాటిలో ఎన్ని పరిష్కరించారు. తదితర విషయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్చకుల సమస్యలు అడిగి తెలుసుకుని సత్వర పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ఏపీ అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు అగ్నిహోత్రం ఆత్రేయబాబు మాట్లాడుతూ ప్రభుత్వం స్కీమ్‌లు అమలు చేయమని ఆదేశాలు ఇచ్చినా క్షేత్ర స్థాయిలో కొన్ని ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్చకుల ప్రయోజనాల కోసం ఇస్తున్న జీవో లకు కొందరు అవినీతి సిబ్బంది అడ్డుకట్ట వేస్తున్నారని అన్నారు. అమాయకులైన అర్చకులతో అక్రమ కేసులు వేయిస్తూ జీవోలు అమలు కాకుండా అడ్డుకుంటున్నారని, ఈ విధానం మారాలని అన్నారు. రూ.5 లక్షల లోపు ఆదాయం ఉన్న ఆలయాలను దేవదాయ శాఖ నిర్వహణ నుంచి అర్చకులు, వంశపారంపర్య ధర్మకర్తల కు అప్పగించాలని కమిషనర్ సర్క్యులర్ ఇచ్చినా కొందరు అధికారుల ప్రోద్బలంతో సిబ్బంది అడ్డుపడుతున్నారని అన్నారు. ఆయా సంస్థల ఆదాయం అకస్మాత్తుగా పెంచి చూపించి రూ.5 లక్షలు దాటినట్టుగా చూపిస్తూ పథకాన్ని నీరుగారుస్తున్నారని వివరించారు. మూడేళ్ల ఆదాయాన్ని పరిశీలించి రూ.5లక్షల లోపు ఆదాయం లోపు ఉన్నవాటిని పరిగణలోకి తీసుకోవాలన్నారు. అర్చక సంఘ జేఏసీ రాష్ట్ర నాయకుడు, జిల్లా అధ్యక్షుడు ఖండవిల్లి కిరణ్‌కుమార్ ఆచార్యులు మాట్లాడుతూ రూ.5 లక్షల లోపు ఆదాయం గల ఆలయాలు అర్చకులు నిర్వహించలేని పక్షంలో తిరిగి ఈవోలకు అప్పగించేలా జీవోలో మార్పు చేయాలని సూచించారు. ఆదిశైవ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మురమళ్ల రాంబాబు మాట్లాడుతూ వంశపారంపర్యం నమోదు, పట్టాదారు పాసు పుస్తకాలలో అర్చకుల పేరు నమోదు విషయంలో రెవెన్యూ శాఖతో వున్న ఇబ్బందులు తొలగించేలాగా ఆదేశాలు జారీ చేయాలన్నారు. దేవదాయ శాఖ తీసుకునే నిర్ణయాల్లో అర్చక ప్రతినిధుల్లో అన్ని సంఘాలకు ప్రాధాన్యం కల్పించాలని కోరారు. సమావేశంలో విజయవాడ హెడ్ ఆఫీస్ ఉప కమిషనర్ రత్నరాజు, హెడ్ ఆఫీస్ సహాయ కమిషనర్ శోభారాణి, హెడ్ ఆఫీసు ఎస్టేట్ ఆఫీసర్ సత్యనారాయణమూర్తి , హెడ్ ఆఫీస్ సూపరింటెండెంట్ వెంకటలక్ష్మి, హెడ్ ఆఫీస్ ఇంజినీర్ విజయదుర్గేష్, మల్టీజోన్ 1డీసీ విజయరాజు, ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల సహాయ కమిషనర్లు దుర్గాప్రసాద్, సోమరాజు, ఆరు జిల్లాల ఈఓలు పాల్గొన్నారు.


APS RTC

టెండరు ప్రకటన

APSRTC, ... (1) Schedule Download : Start Date & Time 13.10.2023, 10:30 hrs. End Date & Time : 02.11.2023, 17:00 hrs. (2) Tenders submission Date & Time (Off-line) : 03.11.2023, 10:30 hrs(Start) to 14:00 hrs(End), at Executive Director's Office, Vijayawada (3) Tenders Opening Date & Time (Off-line) : 03.11.2023, 15:00 hrs, at Executive Director's Office, Vijayawada ... www.apsrtc.ap.gov.in లో Tenders ... APSRTC ...

T.No.: AMT/797(05)/OS-15 Zone-II/2023-24. తేది: 11.10.2023

పురపాలక సంఘం - మండపేట

టెండరు నోటీసు ఆర్.సి.నెం. 50/2023-ఇ1 తేది: 11-10-2023

ఇ-ప్రొక్యూర్ మెంట్ టెండర్ నోటీసు

మండపేట పురపాలక సంఘం ఇంజినీరింగ్ విభాగమునకు సంబంధించి 12 పనులకుగాను ... GGMP ... రూ.118.75లక్షల ... ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ... మండపేట పురపాలక సంఘం కమీషనరు వారిచే ఆన్-లైన్ ద్వారా కోరబడుచున్నవి.

1. ... ప్రారంభ తేదీ : ది.11-10-2023 సమయము : సాయంత్రం గం.05.00ల నుండి
2. ... ముగింపు తేదీ : ది.26-10-2023 సమయము : సాయంత్రం గం.04.00ల వరకు
3. మిగిలిన వివరాల కొరకు www.tender.apeprocurement.gov.in నందు చూడగలరు.

సం/- శ్రీ టి.రామ్‌కుమార్, కమీషనరు. మండపేట పురపాలక సంఘం


### కాలువలో యువకుడి గల్లంతు


దుర్గాప్రసాద్

బిక్కవోలు: మండలంలోని బలభద్రపురం గ్రామంలోని కాలువలో యువకుడు గల్లంతు అయినట్టు ఎస్సై పి.బుజ్జిబాబు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రంగంపేట మండలం దొంతమూరు గ్రామానికి చెందిన పెరుమాళ్ల బాల విజయ దుర్గాప్రసాద్ (17) బలభద్రపురం గ్రామంలోని కాటన్‌దొర విగ్రహం వద్ద ఉన్న కాలువలో స్నానం చేయడానికి దిగాడు. కాలువ మధ్యలోకి వెళ్లగా ప్రవాహం వేగంగా రావడంతో కొట్టుకుపోయాడు. స్నేహితులు కాపాడడానికి ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదన్నారు. యువకుడు కేజీఆర్ కోళ్లఫారంలో పనిచేస్తున్నాడని తెలిపారు. తండ్రి పెరుమాళ్ళ నాగబాబు ఫిర్యాదు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# బీసీలకు సీఎం జగన్ పెద్దపీట

రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్ పిల్లి సుభాష్‌చంద్రబోస్


సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వర్, చిత్రంలో సుభాష్‌చంద్రబోస్

రాజమహేంద్రవరం రూరల్: రాష్ట్రంలోని బీసీలకు అన్ని రంగాల్లో అధిక ప్రాధాన్యమిస్తూ పెద్ద పీట వేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందని రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్ పిల్లి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. బుధవారం శాటిలైట్‌సిటీ గ్రామంలో జక్కంపూడిరామ్మోహనరావు కల్యాణ మంటపంలో రాష్ట్ర శెట్టిబలిజ, గౌడ, ఈడిగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పాలిక శ్రీనివాస్ అధ్యక్షతన బీసీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. బోస్, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. బోస్ మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీన రాజమహేంద్రవరంలో నిర్వహించే బీసీల ఆత్మీయ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చందన నాగేశ్వర్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. బీసీలకు ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంటానన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ మద్దతుగా నిలవాలని కోరారు. వివిధ బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు.


సాక్షి క్లాసిఫైడ్స్

Automobiles

■ అమలాపురంలో ప్రముఖ ద్విచక్ర కంపెనీ యొక్క మోటారుసైకిల్ 2021 & 2022 సం॥ బ్రాండ్ న్యూ వెహికల్స్. ఆకర్షణీయ డిస్కౌంట్ గలదు. V.Raja Purushotham. ✆ : 92466 35123 [R-1171042]

Education

TUTIONS

■ ఇంటర్ (EAMCET, JEE) డిప్లమో, బి.టెక్, B.Sc., B.Com.,(ఆల్ సబ్జెక్ట్స్) 1 to 10th ట్యూషన్స్ & హోం ట్యూషన్స్, స్పోకెన్ ఇంగ్లీష్, DCA, C, జావా, పైథాన్ Cont: బి.టెక్ అకాడమీ, రాజమండ్రి. ✆ : 92472 46181 [R-115]

Real Estate

PLOT FOR SALE

■ కాకినాడ, భానుగుడి 80 అ॥లు మిలట్రీ రోడ్డులో దక్షిణం, స్మార్ట్ సిటీ 80 అ॥లు రోడ్డులో E/F కమర్షియల్ స్థలములు, శ్రీరామ్‌నగర్, శ్రీనగర్, మాధవనగర్‌లలో కలవు. P.A.స్వామి. సంప్ర॥ 98481 07949 [R-101]

■ రాజమండ్రి ఎయిర్ పోర్టుకి దగ్గరలో గల బూరుగుపూడి గ్రామానికి చేర్చి ఫాం హౌసెస్ & ఫాం ల్యాండ్స్ అమ్మకానికి కలవు, వివరాలకు సంప్రదించండి. డైరెక్ట్ ఓనర్. Ph: 94932 22215 P [V-2196]

TO-LET

■ రాజమండ్రి, దానవాయిపేట బైపాస్‌రోడ్డుకు చేర్చి ఉన్న బిల్డింగ్‌లో 3 అంతస్తులు హాస్పిటల్స్ కొరకు అద్దెకు ఇవ్వబడును. ఒక ఫ్లోర్ 3,800 చ॥ అడుగులు. వివరములకు ✆ : 94416 49955 [R-130]

Services

■ వ్యక్తిగత వ్యవసాయ భూములకు, రైతులకు ఇండస్ట్రీలకు పర్సనల్స్‌కు ఆర్థికంగా సహాయం మరియు సలహాలు చేయబడును. సంప్రదించండి. Ph: 7997441253 [H-788386]

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 S [R-6230]

MARRIAGE SERVICE

■ క్రైస్తవ, హిందూ మాలల వివాహ పరిచయ వేదిక, కళ్యాణమాల 14.10.23 తేది శనివారం ఉ॥ 10 గం॥నుండి మ. 2 గం॥ల వరకు సెయింట్‌జాన్స్ లూథరన్ చర్చి, రామారావు పేట, కాకినాడ ✆ 94412 79604 [B-1206210]

Wanted

■ కాకినాడ దోర్స్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన ఆఫీస్ బాయ్, రిసెప్షనిస్ట్ (F) మరియు హెల్పర్లు కావలెను. వయస్సు: 35 సం॥ లోపు, టూ వీలర్ తప్పనిసరి. ✆ 93464 19999 [B-374]

■ హైదరాబాదులో అప్పా ఎల్డర్‌కేర్‌లో ఉద్యోగ అవకాశం. M/F కేర్ టేకర్స్ కావలెను. జీతం: 16-20వేలు, వయస్సు: 21-45, భోజన వసతి ఇన్సూరెన్స్ కలవు. సంప్ర॥ 6300813664 [G-1140]

■ ఫిమేల్ కేర్ టేకర్స్ కావలెను. బీబీకేర్ అండ్ ఎల్డర్ కేర్‌లో వర్క్ చేయడానికి ఫిమేల్ కేర్ టేకర్స్ కావాలి. జీతం: 16-20వేలు, ఫుడ్ అకామిడేషన్ ఇన్సూరెన్స్ కలదు. వ: 21-35, సంప్ర॥ 9381848549 [G-1149]

■ రామకృష్ణ గ్రూపు, (AP No.1) VJA, HYD శ్రీమంతులఇళ్ళలో వృద్ధుల సేవకు, వంట/ఇంటిపని, బేబీకేర్ వర్కర్స్ కావలెను. జీ. 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్ 5 వేలు ✆ 8639756217, 8639756214 [B-1068146]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్/ ఫుల్‌టైమ్ గా వర్క్ చేస్తూ 15 వేలు ఆపైన సంపాదించే అవకాశం. 7207776136 [G-801148]

■ హైదరాబాద్‌లో ఇంటిలో పనిచేయుటకు జంట (భార్య,భర్త) పని మనుషులు కావలెను. ఉచితంగా వసతి కల్పించబడును. ఆకర్షణీయమైన జీతం. ✆ 83286 09240, 94400 35395 [B-1206045]

■ కన్సల్టెన్సీ కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి MF ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 13,000/- - 35000/- ఫ్రీ రూమ్ + భోజనం. HYD Ph: 8919613984 [HA-707]

■ తిరుపతిలో ప్రముఖ కాలేజీకి వార్డెన్స్, నాన్ టీచింగ్ స్టాఫ్, వంట మాస్టర్లు(భార్య&భర్త) లేదా ఇతరులు, హెల్పర్లు Male/Female కావలెను. మంచి జీతం, వసతి కలదు. 8919273485 [T-2261]

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోర్ డెలివరీ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1206681]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్

నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra

సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం. ఫోన్స్: 0883-2483010

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


### ఉల్లాసంగా బాలుర అథ్లెటిక్స్ ఎంపికలు


అండర్-14 షాట్‌పుట్ విభాగంలో పోటీపడుతున్న క్రీడాకారుడు

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): జిల్లా పాఠశాల క్రీడాసమాఖ్య అండర్-14, 17 ఆధ్వర్యంలో బుధవారం కాకినాడ జిల్లా క్రీడామైదానంలో అండర్-14, 17 బాలుర అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలకు ఉమ్మడి తూర్పుగోదావరి పరిధిలో 1,000 మంది విద్యార్థులు హాజరయ్యారు. అండర్-14 బాలుర విభాగంలో 9 అంశాల్లో, అండర్-17 బాలుర విభాగంలో 13 అంశాల్లో రన్స్, త్రోస్, జంప్స్‌లో క్రీడాకారులకు ప్రతిభాపరీక్షలు నిర్వహించారు. ప్రతిభ చూపిన క్రీడాకారుల నుంచి జిల్లా జట్టుకు 54 మందిని ఎంపిక చేశారు. ఎంపికల నిర్వహణలో 95 మంది పీడీలు సహకారం అందించారు. జిల్లా పీఈటీ సంఘ అధ్యక్షుడు రవిరాజు, రాష్ట్ర అథ్లెటిక్స్ సంఘ సభ్యులు టీవీఎస్ రంగారావు, పీడీలు గిరి, ప్రసాద్‌రెడ్డి, బాబి, కౌరు, శ్రీనివాస్, సింహాద్రి, శ్రీహరి రాజు, సురేష్ పాల్గొన్నారు. ఎంపికలను జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య జిల్లా కార్యదర్శి బీవీవీఎస్‌వీ ప్రసాద్ పర్యవేక్షించారు.

**ఎంపికలు 13కు వాయిదా:** ఈనెల 12న పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో కాకినాడలో జరగాల్సిన పలు క్రీడాంశాల్లో ఎంపికలు ఈ నెల 13కు వాయిదా వేసినట్లు సంఘ కార్యదర్శి ప్రసాద్ తెలిపారు. కబడ్డీ అండర్17, 14 బాలురు, జూడో అండర్-14, 17 బాలికలు ఎంపికలు జరుగుతాయన్నారు. 13న జరగాల్సిన ఎంపికలు యథావిధిగా జరుగుతాయని, ఈ మార్పును పీడీలు గమనించాలని ఆయన కోరారు.

### చేనేతలో నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం

- ఇన్వెస్ట్ ఇండియా టీం కమిటీ ప్రతినిధి హరిప్రీత్‌సింగ్
- పులుగుర్తలో కేంద్ర బృందం పర్యటన

అనపర్తి: చేనేతలో నూతన ఆవిష్కరణలను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చేనేత జౌళీశాఖ ఒక జిల్లా ఒక ఉత్పత్తి కేంద్ర పరిశీలకుడు, ఇన్వెస్ట్ ఇండియా టీం కమిటీ ప్రతినిధి హరిప్రీత్‌సింగ్ అన్నారు. అనపర్తి మండలం పులుగుర్తలోని చేనేత సొసైటీని కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నియమించిన వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ (ఓడీఓపీ) ప్రతినిధులు బృందం పరిశీలించింది. ఓడీఓపీలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందించే ప్రోత్సాహానికి, అవార్డుకు జిల్లా నుంచి పులుగుర్త చేనేత సొసైటీ ఎంపికైన నేపథ్యంలో ఇన్వెస్ట్ ఇండియా కమిటీ ప్రతినిధుల బృందం రెండో విడత పరిశీలనలో భాగంగా బుధవారం పులుగుర్తకు వచ్చారు. ఈ సందర్భంగా పులుగుర్త చేనేత సహకార సంఘం ద్వారా తయారు చేస్తున్న ఉత్పత్తులు, నాణ్యత, మల్హా, చేనేత, అనుబంధ కార్యకలాపాల ద్వారా ఉపాధి పొందుతున్న కార్మికులు తదితర వివరాలను కమిటీ బృందం అడిగి తెలుసుకుంది. క్షేత్రస్థాయిలో మల్హా తయారీని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ ప్రతినిధి హరిప్రీతిసింగ్ మాట్లాడారు. పులుగుర్త చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో మల్హా కాటన్ వస్త్రాల తయారీలో సహజ వనరులను వినియోగించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక జిల్లా ఒక ఉత్పత్తి కార్యక్రమం ద్వారా పులుగుర్త మల్హాకు దేశ వ్యాప్తంగా బ్రాండ్ ఇమేజ్ తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. జేసీ ఎస్.తేజ్‌భరత్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ సువర్ణ, రాష్ట్ర చేనేత, జౌళిశాఖ కమిషనర్ కె.శ్రీకాంత్ ప్రభాకర్, జిల్లా హ్యాండ్‌లూమ్స్ ఆర్డీ బి.ధనుంజయరావు, జిల్లా అధికారి జి.కృష్ణభాస్కర్ పాల్గొన్నారు.

### హోటల్‌పై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

బోట్‌క్లబ్: స్థానిక రామారావుపేట సెంటర్‌లోని న్యూ కృష్ణాస్ సుబ్బయ్య హోటల్‌పై బుధవారం ఫుడ్‌సేఫ్టీ అధికారులు దాడులు చేశారు. వినియోగదారుడు కొనుగోలు చేసిన కూరలో పురుగులు ఉండడంతో అతను ఫుడ్‌సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశారు. అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ శ్రీనివాస్, ఫుడ్‌సేఫ్టీ అధికారి కేవీ సుబ్బారావు ఆధ్వర్యంలో హోటల్‌లో తనిఖీలు నిర్వహించారు. పలు ఆహార పదార్థాల శాంపిల్స్ తీసి ల్యాబ్‌కు పంపుతామని ఫుడ్‌సేఫ్టీ అధికారులు తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు 12న ఇదే హోటల్‌పై ఫుడ్‌సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించి నాణ్యత లేని జీడిపప్పు, కారం వంటి వాటిని ల్యాబ్‌కు పంపగా అవి పాడైనట్లు రిపోర్టు వచ్చిందన్నారు.

హోటల్ యజమాని సుబ్బారావు గుప్తాపై కేసు నమోదు చేశామని, ఇది జాయింట్ కలెక్టర్ కోర్టులో పెండింగ్ ఉందన్నారు. హోటల్‌లోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలు తయారు చేసే ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని నోటీసులు జారీ చేశారు.


बैंक ऑफ महाराष्ट्र Bank of Maharashtra

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

జోనల్ ఆఫీస్ విజయవాడ, 1వ అంతస్తు, ఇన్ఫినిటీ ప్లాజా, డి.నెం.59A-21-7/3, హైస్కూల్ రోడ్, పటమట, విజయవాడ, ఆం.ప్ర-520007, టెలిఫోన్: 0866-2431225

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన (అనుబంధం - IV A)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు తనఖాపెట్టిన/ చార్జ్‌చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తి/ ఆస్తులు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, విజయవాడ జోన్, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోబడినవని. ... "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అదే విధంగానే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికన 17-11-2023 (అమ్మకం తేదీ)న విక్రయించబడునని ... 

1. శ్రీ మహమ్మద్ హసన్ షరీఫ్ - రావులపాలెం బ్రాంచ్-8971040006 / 9492343844 / 8096145501

| | |
|---|---|
| రుణగ్రహీత(లు), గ్యారంటార్ల పేర్లు మరియు సంబంధిత బ్రాంచ్ | 1) శ్రీ మహమ్మద్ హసన్ షరీఫ్ (రుణ గ్రహీత) తండ్రి మహ్మద్ ... డి. 6-159/C, గవర్నమెంట్ కాలేజీ దగ్గర, రావులపాలెం, తూర్పుగోదావరి జిల్లా,ఆంధ్రప్రదేశ్-533238 2) శ్రీమతి ముంతాజ్ మదీనా బీబీ (సహ రుణగ్రహీత) భర్త మహ్మద్ హసన్ షరీఫ్, డి. 6-159/C, గవర్నమెంట్ కాలేజీ దగ్గర, రావులపాలెం, తూర్పుగోదావరి జిల్లా,ఆంధ్రప్రదేశ్-533238, రావులపాలెం బ్రాంచ్ -8971040006 / 9492343844 / 8096145501 |
| 02-03-2023 నాటికి బకాయి మొత్తం | రూ. 1549232 (...)+ 02-02-2023 నుండి వర్తింపులో వడ్డీ ... + వ్యయాలు మరియు ఇతర ఖర్చులు మొదలైనవి. |
| స్థిరాస్తి సంక్షిప్త వివరణ, తెలిసిన బాకీలు రుణభారాలతో | తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం మండలం, కొమరాజులంక గ్రామం-533238 వద్ద గల డి.నం. 1-77/1 సమీపాన మరియు డి.నం. 1-686తో నివాస భవనంతో మొత్తం విస్తీర్ణం 260.16 చ.గజాలు ... 199.49 చ.గజాలు లేదా 165.17 చ.మీటర్ల ... సర్వే నం. 52 క్రింద ... పార్ట్ 1: ... నం. 31/2015 ... 161.94 చ.గజాలు లేదా 134.46 చ.మీటర్ల ... : ఉత్తరంవైపు: 28'6" ... 49'0" ... 57'00" ... దక్షిణంవైపు : 26'6" ... పార్ట్ 2: ... 37.55 చ.గజాలు లేదా 30.71 చ.మీటర్ల ... తూర్పు:12.00 అడుగులు ... 12.00 అడుగుల ... 169.00 అడుగుల ... 169.00 అడుగులు ... |
| | రిజర్వు ధర: 24,68,890/-, బయానా: రూ.2,46,889/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- |
| స్వాధీనత రకం | భౌతిక |

ఇ-వేలం తేదీ: 17-11-2023న మ.1.00 గం. నుండి సా.5.00 గం.మధ్య చివరి 10 నిమిషాలలో బిడ్ వేసిన సందర్భంలో 10 నిమిషాల ఆటోమెటిక్ పొడిగింపుతో
ఆస్తుల తనిఖీ : 07-11-2023 మరియు 08-11-2023 ఉ.10.00 గం. నుండి సా.05.00 గం. మధ్య
బిడ్ ధరఖాస్తు/ KYC డాక్యుమెంట్లు/ బయానా రుజువు మొదలైనవి దాఖలు కొరకు చివరి తేదీ IBAPI E BIKRAY నిబంధనల ప్రకారం.
అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం బ్యాంక్ వెబ్‌సైట్‌లో ఏర్పాటు చేసిన లింక్ https://www.bankofmaharashtra.in/propsale.asp మరియు E-bikray portal (www.ibapi.in) కూడా రిఫర్ చేయండి.

తేది: 11-10-2023 ప్రదేశం: విజయవాడ

సం/- అధీకృత అధికారి బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర